ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 336 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 16 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో

# 11 మంది అరెస్ట్

### మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌లకు పాజిటివ్

**హైదరాబాద్ మార్చి 15, (ప్రభాత ఉదయం):**

రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్‌లో జరిగిన ఫామ్ హౌస్ పార్టీపై పోలీసులు నిర్వహించిన సోదాలు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. డ్రగ్స్ వినియోగం, విదేశీ మద్యం, అలాగే పోలీసులపై కాల్పులు జరిగాయని ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మొత్తం 11 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం బయటపడటంతో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

**ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడి:**

మొయినాబాద్ ప్రాంతంలోని పంజుగుల రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో లగ్జరీ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు అక్కడికి వెళ్లిన సమయంలో ఫామ్ హౌస్‌లో భారీ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి మద్యం సేవిస్తున్నట్లు అధికారులు దర్యాప్తులో తేలింది. పార్టీలో పాల్గొన్న వారిలో మొత్తం 10 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నట్లు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ..మిగతా 2లో

## పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాలకు

# మోగిన ఎన్నికల నగారా

### బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను ప్రకటించిన ఈసీ




**న్యూఢిల్లీ, మార్చి 15 (ప్రభాత ఉదయం):**

పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల పదవీకాలం మే, జూన్‌లలో వేర్వేరు తేదీల్లో ముగియనుంది. ఈ రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తి చేసిన ఎన్నికల సంఘం. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లోనూ ఇటీవల పర్యటించింది. "ఎన్నికలు జరిగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటించాం. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు పార్టీల నేతల సలహాలు స్వీకరించాం. జిల్లా ఎలక్టోరల్ అధికారులు, ఎస్పీలు, ఐజీలు, డీఐజీలతోనూ భేటీ జరిగింది. చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, సీఎస్‌లు, డీజీపీలు, నోడల్ అధికారులతోనూ భేటీ జరిగింది. ఎస్ఐఆర్‌కు సంబంధించి బీఎల్‌వోలకు మౌలిక సదుపాయాలు కల్పించాం. పారదర్శక, నిష్పాక్షికంగా ఎన్నికల కోసమే ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నాం. ఓటరు అవగాహన కార్యక్రమాల అధికారులు, యువ ఓటర్లతో మాట్లాడాం" అని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పారదర్శక, నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. యువత ముందుకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. భారత్‌లో ఎన్నికల ..మిగతా 2లో



# ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని

### ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

### ఇఫ్తార్ విందులో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మార్చి 15, (ప్రభాత ఉదయం):**

ముస్లిం సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ శక్తులు మతాల పేరిట సమాజాన్ని విభజించి, ఉద్రిక్తతలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

"ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని. తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా నిలబడదాం" అని రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు.

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. "మనం సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే అన్ని మతాల ..మిగతా 2లో

## పుట్టా మహేశ్‌పై

# చంద్రబాబు సీరియస్

### నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

**హైదరాబాద్ మార్చి 15, (ప్రభాత ఉదయం):**

మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ..మిగతా 2లో






## విజయ్‌కు బీజేపీ డిప్యూటీ సీఎం

# పదవి ఆఫర్

**న్యూఢిల్లీ, మార్చి 15 (ప్రభాత ఉదయం):**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో విజయ్ పార్టీ పొత్తు ఉంటుందనని గత కొన్ని రోజులుగా వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలో బీజేపీతో కలిసి పోటీ చేసే ప్రసక్తే లేదని టీవీకే పార్టీ స్పష్టం చేసింది. అయినా ఈ పొత్తు వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా విజయ్‌కు బీజేపీ డిప్యూటీ సీఎం ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. పొత్తులో భాగంగా టీవీకేకు 80 సీట్లు ఇవ్వనున్నట్లుగా సమాచారం.

**తుదిదశలో బీజేపీ--టీవీకే చర్చలు**

తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ, టీవీకే మధ్య సీట్ల పంపకం చర్చలు తుదిదశకు చేరుకున్నాయని వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందం కుదిరితే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు ..మిగతా 2లో

## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

### డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం



**హైదరాబాద్ మార్చి 15, (ప్రభాత ఉదయం):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

"ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా ..మిగతా 2లో

# ఇది మీ ప్రభుత్వం, నేను మీ సోదరుడిని



**మొదటి పేజీ తరువాయి...**

వారు ఐక్యంగా ఉండాలి. కొందరు మన మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

తమ ప్రభుత్వం ముస్లిం సమాజానికి ఇచ్చిన పదవులను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మహ్మద్ అజారుద్దీన్‌కు కేబినెట్ మంత్రి పదవి, సీనియర్ నేత మహ్మద్ అలీ షబ్బీర్‌కు ప్రభుత్వ సలహాదారు పదవితో పాటు, ఎనిమిది మంది మైనారిటీ నేతలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని తెలిపారు. క్రీడాకారులైన మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం, బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్ల బహుమతి అందించామని చెప్పారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా, ఉద్యోగావకాశాలకు బాటలు వేశారని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ నేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## విజయ్‌కు బీజేపీ డిప్యూటీ సీఎం పదవి ఆఫర్

**మొదటి పేజీ తరువాయి...**

భావిస్తున్నారు. ఇక విజయ్ మాత్రం భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవిని లక్ష్యంగా పెట్టుకున్నారని సమాచారం. ఈ అంశం కూడా ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ప్రధానంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**విజయ్ అభిమాన ఓటు బ్యాంకుపై బీజేపీ దృష్టి**

ఎన్‌డీఏలోకి విజయ్ పార్టీని తీసుకురావడానికి బీజేపీ పలు మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. విజయ్‌తో సంప్రదింపులు కొనసాగించేందుకు ఇతర రాష్ట్రానికి చెందిన ఒక డిప్యూటీ ముఖ్యమంత్రి కూడా మధ్యవర్తిగా పనిచేస్తున్నారని తెలుస్తోంది. తమిళనాడులో విజయ్‌కు భారీగానే అభిమానులు ఉన్నాయి. ఇదే ఇప్పుడు బీజేపీకి కీలకంగా మారవచ్చని పార్టీ వ్యూహకర్తలు భావిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో కేవలం 2 శాతం ఓట్ల మార్పు కూడా ఫలితాన్ని ప్రభావితం చేయగలదని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు.

**విజయ్ వర్గంలో ఆందోళన**

అయితే ఎన్‌డీఏతో పొత్తుపై విజయ్‌కు దగ్గరగా ఉన్న కొందరు సలహాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. స్వతంత్ర రాజకీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వచ్చిన కొత్త పార్టీగా టీవీకే తన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. ప్రారంభ దశలోనే జాతీయ కూటమిలో చేరితే పార్టీ ఇమేజ్ దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తున్నట్లుగా సమాచారం.

**టీవీకే పొత్తు అవకాశం లేదు : అన్నాడీఎంకే చీఫ్**

ఇదిలా ఉండగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ టీవీకేతో పొత్తు కుదుర్చుకునే అవకాశం లేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి వెల్లడించారు. టీవీకేతో పొత్తు ఉంటుందని వస్తున్న వార్తలు కేవలం మీడియా ఊహాగానాలేనని తెలిపారు. ఇప్పటి వరకు ఆ పార్టీతో ఎలాంటి చర్చలు జరగలేదని, అలాంటప్పుడు ఎలా పొత్తు ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఎన్‌డీఏతో పొత్తు ఉండదని టీవీకే స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. అయినా పొత్తు సంబంధించిన వార్తలు వస్తూనే ఉండటం గమనార్హం.

**అభ్యర్థుల ఎంపికపై కసరత్తు**

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్‌కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది. ప్రస్తుతానికి ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్, బీజేపీ- అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. మరి విజయ్ ఒంటరిగా బరిలోకి దిగుతారా లేదా ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకుంటారా అనేది చూడాల్సి ఉంది.



## ఈనెల 22న రైతు భరోసా


### సిద్దిపేట జిల్లా నుంచి విడుదల చేయనున్న సీఎం

### తొలి విడతగాఎకరం వరకు 70 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం

**హైదరాబాద్, మార్చి 15 (ప్రభాత ఉదయం):**

అన్నదాతలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 22న రైతు భరోసా మొదటి విడత నిధులు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి రైతు భరోసా నిధులు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. తొలి విడతగా 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి ఒక ఎకరం వరకు నిధులు విడుదల చేస్తారు. ఒక ఎకరం వరకు రైతు భరోసా కింద రూ.3,590 కోట్ల నిధులు విడుదల చేయనున్నారు.రెండో విడతగా మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్ల నిధులు, మొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లోకి రూ.9 వేల కోట్లు విడుదల చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోపు మూడో విడతగా మొత్తం రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో రేవంత్ రెడ్డి చర్చించారు.

## పుదుచ్చేరితోపాటు నాలుగు రాష్ట్రాలకు మోగిన ఎన్నికల నగారా




**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహణ అంటే ప్రజాస్వామ్య పండుగ అంటూ వ్యాఖ్యానించారు.

**నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో ఇలా..**

మొత్తం ఓటర్ల సంఖ్య - 17.4 కోట్లు
మొత్తం అసెంబ్లీ స్థానాలు 824
పోలింగ్ స్టేషన్లు - 2.19లక్షలు
ఎన్నికల అధికారులు - 25 లక్షలు

"ఐదు రాష్ట్రాల్లో మొత్తం 25 లక్షల మంది ఎన్నికల అధికారులు ఉన్నారు. 15 లక్షల మంది పోలింగ్ సిబ్బంది, 8.5 లక్షల మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. మొత్తం 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. పోలింగ్, ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నాం. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. దివ్యాంగులు, వృద్ధులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేయాలి. అభ్యర్థుల ఫొటోలు ఈవీఎంలపై ప్రదర్శించాలని సూచించాం. పోలింగ్ ఏజెంట్ల బూత్‌లు వంద మీటర్ల తర్వాత ఏర్పాటు చేయాలి. ఓటరు సేవల కోసం ఈసీఐనెట్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేశాం. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వందశాతం వెబ్‌కాస్టింగ్ ఉంటుంది" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు.

బైపోల్స్ ఆరు రాష్ట్రాల్లో 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు జరగనున్నాయి. గోవా, గుజరాత్, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్క నియోజకవర్గం చొప్పున ఉపఎన్నిక జరగనుంది. కర్ణాటక, మహారాష్ట్రలో రెండు నియోజకవర్గాల చొప్పున ఉపఎన్నికలు జరుగుతాయి. కర్ణాటక(2), గోవా(1), నాగాలాండ్(1), త్రిపుర(1)లో ఏప్రిల్ 9న ఎన్నికల పోలింగ్ జరగనుంది. మహారాష్ట్ర(2), గుజరాత్(1)లో ఏప్రిల్ 23న ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. మే 4న ఉపఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## ఇస్ఫహాన్‌పై భారీ దాడులు

**న్యూఢిల్లీ, మార్చి 15 (ప్రభాత ఉదయం):**



ఇరాన్‌కు చెందిన అత్యంత కీలక అణు కేంద్రం ఉన్న ఇస్ఫహాన్ నగరంపై అమెరికా - ఇజ్రాయెల్ విమానాలు విరుచుకుపడ్డాయి. ఆదివారం ఉదయం నుంచి నగరంలోని వివిధ ప్రదేశాల్లో భారీ పేలుళ్లు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. చాలా చోట్ల భారీ ఎత్తున నల్లని పొగ ఆకాశాన్ని కమ్మేసిందని, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు తక్కువ ఎత్తులో ఎగురుతూ ఈ దాడులు చేసినట్లు చెబుతున్నారు.

**స్పేస్ రీసెర్చ్ సెంటర్‌పై దాడి..**

పశ్చిమ టెహ్రాన్‌లోని ఇరాన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఇరాన్ తనకు అవసరమైన శాటిలైట్ ఇంటెలిజెన్స్ మ్యాపింగ్ సమాచారాన్ని ఇక్కడి నుంచే సేకరిస్తుంది.

**భారీ బాంబర్‌ను పంపి...**

ఇరాన్‌పై దాడులకు అమెరికా తన వద్ద ఉన్న బి-52 బాంబర్ విమానాన్ని పంపినట్లు తెలుస్తోంది. ఇది దాదాపు 38 టన్నుల బాంబులను తీసుకెళ్లగలదు. దీనికి సంబంధించిన వీడియోను సెంట్రల్ కమాండ్ ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఆదివారం ఉదయం దాదాపు 20 నిమిషాల వ్యవధిలోనే 20 భారీ పేలుళ్లు వినిపించినట్లు స్థానికులు వెల్లడించారు. ఎయిర్‌పోర్టు వద్ద ఇవి చోటు చేసుకున్నట్లు చెబుతున్నారు.



## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో 11 మంది అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి...**

సబ్‌ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు తనిఖీలు నిర్వహించగా డ్రగ్స్, విదేశీ మద్యం వినియోగించినట్లు ఆధారాలు లభించాయి.

**పోలీసులపై కాల్పుల ఆరోపణ:**

ఈ ఘటనలో మరో సంచలన అంశం బయటపడింది. పోలీసులు ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సమయంలో కాల్పులు జరిగాయని సబ్‌ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. కాల్పుల ఘటన నేపథ్యంలో పోలీసులు ఫామ్ హౌస్‌ను పూర్తిగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా జర్మనీకి చెందిన 32వ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌లను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ సంఘటన కేసును మరింత తీవ్రంగా మార్చింది.

**డ్రగ్స్ స్వాధీనం:**

పార్టీలో పాల్గొన్న వ్యక్తుల నుంచి డ్రగ్స్ కూడా స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. ముఖ్యంగా డ్రైవర్ సిల్వరి శరత్ కుమార్ వద్ద నుంచి కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కొకైన్ బరువు 0.26 గ్రాములు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో బెంగళూరుకు చెందిన ఓ అడ్వకేట్ ఈ డ్రగ్స్ తీసుకువచ్చారు. అతడే పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్:**

పార్టీలో పాల్గొన్న వారికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి పాజిటివ్ వచ్చినట్లు ఈగల్ ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో మొత్తం 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ ఎఫ్ ఐ ఆర్ ,లో పలువురు నిందితుల పేర్లను చేర్చారు. వీరందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

**విదేశీ మద్యం స్వాధీనం:**

పార్టీలో భారీగా విదేశీ మద్యం వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 48 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల బాటిళ్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి వీటిని వినియోగించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

**ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు:**

డ్రగ్స్ స్వాధీనం కావడం, డ్రగ్ పరీక్షల్లో పాజిటివ్ రావడం వంటి అంశాల కారణంగా పోలీసులు (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ చట్టం కింద డ్రగ్స్ వినియోగం, నిల్వ, సరఫరా వంటి అంశాలకు కఠిన శిక్షలు విధించనున్నారు.

**డ్రగ్స్ సరఫరాపై ఆరా:**

ఈ కేసులో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారు, మరెవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీ నిర్వహణ, ఆయుధం వినియోగం, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలన్నింటినీ పోలీసులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి...**

నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

## పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్

**మొదటి పేజీ తరువాయి...**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు.

వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

# ఆక్రమణల పై 'హైడ్రా' ఉక్కుపాదం


పోలీసుల అదుపులో భూ ఆక్రమణ దారులు


ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన బోర్డు ఏర్పాటు చేసిన హైడ్రాధికారులతో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు


ఆక్రమణలో ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ ను తొలగించిన హైడ్రా అధికారులు

- రూ. 130 కోట్ల ప్రభుత్వం భూమి స్వాధీనం
- అత్తాపూర్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో గల 2.32 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్, సూచిక బోర్డు ఏర్పాటు.
- సద్దుమనిగిన గ్రేటర్ కైలాసగిరి - శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయాల పరిసర ప్రభుత్వ భూ సమస్య.
- రేకుల ప్రహరి తొలగించవద్దంటూ ఆత్మహత్య యత్నంచేసిన సిక్కులు.
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారం అమోఘమన్న స్థానికులు.
- హైడ్రా కమీషనర్ రంగనాథ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్థానికులు

**రాజేంద్రనగర్, మార్చి15 (ప్రభాత ఉదయం):**

అత్తాపూర్ సర్కార్ భూముల ఆక్రమణల పై హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపారు. అక్కడి విలువైన ఆస్తులకు ఆక్రమణచర నుంచి విముక్తి కలిగించడానికి ఆపరేషన్ రాంబాగ్ (గ్రేటర్ కైలాసగిరి) చేపట్టారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని రాంబాగ్ సర్వే నంబరు 354/1, 354/2, 354/3లలో గల 2.32 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ బహిరంగ మార్కెట్ లో

రూ. 130 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. అదే ప్రభుత్వం ధర ప్రకారం రూ.27.5 కోట్లు పలుకుతుంది. ఈ స్థలం చుట్టూ దేవాలయాలు మధ్యలో ప్రభుత్వ భూమి ఉంది. ఒక వైపు దేవాలయాలకు కేటాయించాలని, మరో వర్గం సిక్కులకు ఇవ్వాలని స్థానికంగా ఎప్పటి నుంచో ఈ వివాదం కొనసాగుతుంది. ఆయా వర్గాలు తమదంటూ వస్తున్నాయి. ఇటీవల సిక్కులు తమకు సదరు భూమిని గురుద్వారాకు కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్థలం విషయంపై సరైన నిర్ణయం తీసుకోవాలని ఈ ఏడాది జనవరి నెల 29న జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇందుకు గాను 3 నెలల గడువు ఇచ్చింది. ఈ లోగా సిక్కు మతస్తులు 2.34 ఎకరాల చుట్టూ ఉనుప రేకులతో ప్రహరీ నిర్మించి వారి ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో వివాదం మరింత ఉద్రిక్తతంగా మారింది. అయితే సర్వే నంబర్లు 354/1, 354/2, 354/3లలో గల 2.32 ఎకరాల లో గల విలువైన 13474 గజాలప్రభుత్వ భూమిని హైడ్రా, రెవిన్యూ అధికారులు ఆదివారం స్వాధీన చేసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి తీసుకుకోవడం తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులను ఉత్పన్నం చేసింది. దాంతో గత కొన్ని రోజులుగా అత్తాపూర్ రాంబాగ్ శ్రీ సీతారామ చంద్ర స్వామి - గ్రేటర్ కైలాసగిరి చిన్న అనంతగిరి ఉమామహేశ్వర దేవాలయాల మధ్యన ఉన్న ఈ స్థల వివాదం రోజురోజుకు ఆందోళనలను తీవ్ర తరంచేసిన విషయం విధితమే. స్థానిక ప్రజలు దీని పై పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ స్వయంగా రెవిన్యూ అధికారులతో కలసి వివాద స్థలాన్ని పరిశీలించారు. అట్టి స్థలం ప్రభుత్వ భూమి అని అధికారులు తేల్చారు. ఈ విషయంలో పరిస్థితి ఇరు వర్గాల నడుమ ఆందోళనలు తారాస్థాయికి చేరేలా కొనసాగింది. దీంతో ఇరువర్గాలను సముదాయించడంలో అధికారులు సఫలమయ్యారు. ఈ తరుణంలో హైడ్రా కమీషనర్ ఒక మతం పేరిట స్థలాన్ని స్వాధీనం చేసుకున్న వారికి కూడా నచ్చజెప్పారు. దీని అధికారులు అప్రమత్తమై హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆదేశాలు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచనతో ఆదివారం తెల్లవారు జామున భారీ బందోబస్తు నడుమ ఆక్రమించేందుకు ఒక వర్గం ఏర్పాటు చేసిన నిర్మాణాలను, రేకుల ప్రహారీ తొలగించారు. అనంతరం చుట్టు ప్రభుత్వ ఫెన్సింగ్, సూచిన బోర్డు ఏర్పాటు చేశారు. ఈ ఘటనలో మత సెంటిమెంట్ దెబ్బ తినకుండా కొంత స్థలం వదిలారు. అయితే ఈ సందర్భంగా ఓ వర్గాలనికి చెందిన కొందరు అధికారులను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు సంయమానంతో వ్యవహరించి పరిస్థితులు సద్దుమనిగేలా చర్యలు తీసుకున్నారు. విలువైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం పట్ల పాండురంగానగర్, హైదర్ గూడ, అత్తాపూర్ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు. తాము ఏ మతానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించామని పలు పార్టీలకు చెందిన కొందరు నాయకులు వెల్లడించారు. రాజేంద్రనగర్ జోన్ డిసిపి శ్రీనివాస్ ఆవేశాలతో రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్ స్వయా పర్యవేక్షణలో పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించి, హైడ్రా కు సహకరించారు.

**రేకుల ప్రహారి తొలగించవద్దంటూ ఆత్మహత్య యత్నంచేసిన సిక్కులు :**

ఆదివారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ హైడ్రా చేపట్టిన ఆక్రమణల తొలగింపును అడ్డకుంనేందుకు ఒక వర్గానికి చెందిన వారు ప్రయత్నించారు. సిక్కు సమాజం గురుద్వారా సలహాదారుడు ఎక్బాల్ సింగ్ ఒంటి పై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. అడ్డుకున్న పోలీసులు అతన్ని ఆ ప్రయత్నం నుంచి నిలువరించారు. అనంతరం ఎక్బాల్ సింగ్ తోపాటు మరో 15 మంది ఆందోళన కారులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

**రంగనాథ్ చిత్రపటానికి స్థానికుల పాలాభిషేకం :**

రూ. 100 కోట్ల ప్రభుత్వం భూమి స్వాధీనం అధికారులు స్వాధీనం చేసుకోవడంతో కొన్ని ప్రాంతాలలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు స్థానికులు పాలాభిషేకం చేశారు. హైడ్రా చర్యలు అభినందనీయమని కొనియాడారు. కోట్లాధి రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కాపాడడంతో అన్ని శాఖలను సమన్వయం చేసి రంగనాథ్ తీసుకున్న చర్యలు హర్షనీయమని వారు చెప్పారు. అందుకోసం పూర్తి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ తో పాటు వివిధ శాఖల అధికారులకు పలు పార్టీల నాయకులు గోరిగె రాజు, రామ్ లఖణ్, సామ ఇంద్రపాల్ రెడ్డి, మ్యాధం రామేశ్వర్ రావు, నారగూడెం మల్లారెడ్డి, మొంద్ర కొమురయ్య, వనం శ్రీరామ్ రెడ్డి, షాబాద విజయ్ కుమార్, సులిగే వెంకటేష్, ప్రణవ భక్త సమాజం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


మైలార్ దేవుపల్లి లో జరిగిన బొడ్రాయి పూజల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

## ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి15 (ప్రభాత ఉదయం)**

మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజేసే విధంగా ముందుకు సాగాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి అన్నారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి లో జరిగిన బొడ్రాయి బోనాల పండుగ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. కాటేదాన్ డివిజన్ మైలార్దేవపల్లి లో నూతనంగా ప్రాణ ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి బోనాల పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... బొడ్రాయి అమ్మ వారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు .గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అక్కెం కృష్ణ యాదవ్, కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ , మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్, డి రమేష్ ముదిరాజ్ , రాము యాదవ్ , సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి . మైసిరెడ్డి బండ రాజేష్ యాదవ్ ఏడ్ల కాడి సూర్యం మైలార్ దేవ్ పల్లి యూత్ అధ్యక్షుడు . అక్కెమ్ రఘు యాదవ్, కొంపల్లి జగదీష్ ,ఎగ్గే మహేష్, జి రాజు, బాలరాజు యాదవ్, ఉప్పల్ శ్రీను, సునీల్ సింహాద్రి బొంబాయి రవి, చిరంజీవి, నరేష్ యాదవ్, వెంకటరమణ ,వేణు ముదిరాజ్ ,సంతు, సింహాచలం, జగన్ ముదిరాజ్, మధు చారి, కార్తీక్, పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఎం కొమురయ్య


పొన్నమోని మల్లేష్ యాదవ్


షాబాద విజయ్ కుమార్


సేడం వెంకటరమణ గుప్తా

## బీజేపీ రంగారెడ్డి జిల్లా కమిటీలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల నుంచి నలుగురికి చోటు

**బుద్వేల్, మార్చి 15 (ప్రభాత ఉదయం)**

*బీజేపీ రంగారెడ్డి జిల్లా కమిటీ లో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లకు నాలుగు పదవులు లభించాయి. జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నాయకత్వంలో వీరు పనిచేయాల్సి ఉంటుంది. హైదర్ గూడ కు చెందిన ఎం కొమురయ్య బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా, ప్రేమావతిపేట్ కు చెందిన పొన్నమోని మల్లేశ్ యాదవ్ జిల్లా కార్యదర్శిగా నియమితులైనారు. పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శిగా హైదర్ గూడ కు చెందిన షాబాద విజయ్ కుమార్, ఐటీ సెల్ ఇంచార్జి గా బాబుల్ రెడ్డినగర్ కు చెందిన సేడెం వెంకటరమణ గుప్తాలు నియమితులైనారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులైన 'పొన్నమోని మల్లేశ్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై నమ్మకముంచి జిల్లా కార్యదర్శిగా నియమించడం సం తోషకరమైన విషయమన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు.*



ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్



హుడా కాలనీ లో ఈ వేస్ట్ సేకరణ కోసం ర్యాలీ నిర్వహిస్తున్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య

# ఈ వేస్ట్ ఇవ్వండి.. పాయింట్లు గెలుచుకోండి

## ఈ వేస్ట్ మేనేజ్ మెంట్ పై అత్తాపూర్ సర్కిల్ లో పైలట్ ప్రాజెక్టు

**బుద్వేల్, మార్చి 15 (ప్రభాత ఉదయం)**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ వేస్ట్) జీహెచ్ఎంసీ కౌంటర్ల వద్ద ఇచ్చినట్లయితే పాయింట్లు ఇచ్చి దుకాణాలలో అంత మొత్తానికి షాపింగ్ చేయడానికి ఆన్ లైన్ లో కూపన్లు అందజేయడం జరుగుతుందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తెలిపారు. ఈ వేస్ట్ ను జీహెచ్ఎంసీ కి ఇచ్చినందుకు సర్టిఫికేట్ కూడా మేయిల్ ద్వారా పంపించడం జరుగుతుం దన్నారు. గ్రేటర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టు గా అత్తాపూర్ సర్కిల్ లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసు న్నామన్నారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ హుడా కాలనీలో ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలోని రాజపుష్ప, జనప్రియ అపార్ట్మెంట్లతో పాటు హైదర్ గూడ, అత్తాపూర్, సులేమాన్నగర్, శాస్త్రీపురం, మైలార్ దేవుపల్లి, కాటేదాన్ డివిజనల్లలో డివిజన్ కు ఒకటి చొప్పున ఈ వేస్ట్ కలెక్షన్ సెం టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వేస్ట్ ను భూమిపై పడవేస్తే అవి భూమిలో కరుగవు అని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కౌంటర్ ల దగ్గరకు తీసుకువచ్చినట్లయితే వాటిని సేకరించి రీసైక్లింగ్ సెంటర్లకు పంపించి వాటిని రీయూజ్ చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ వేస్ట్ ఇచ్చిన వారి పోన్ నెంబర్లకు పాయింట్స్ రూపంలో పంపించడం జరుగుతుందని. అవి కూపన్లుగా ఉపయోగించి సూచించిన దుకాణాలలో షాపింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.


పద్మ చక్ర అవార్డు అందుకుంటున్న గుమ్మడవెల్లి సోమన్న

## పద్మ చక్ర అవార్డు అందుకున్న కడవెండికి చెందిన గుమ్మడవెల్లి సోమన్న

### తెలంగాణ ఉద్యమకారుడు, పద్మశాలి బిడ్డ కు దక్కిన గౌరవం

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రభాత ఉదయం):**

జిల్లాలోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, పద్మశాలి బిడ్డ గుమ్మడవెల్లి సోమన్న కు ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో పద్మ చక్ర అవార్డు సినీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కడవెండి మాజీ ఎంపిటిసి దుబ్బాక కవిత రత్నాకర్ రెడ్డి . మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు కాశబోయిన యాకన్న, మాజీ వార్డ్ మెంబర్ సులుగురి మహేష్, చిన్ననాటి మిత్రులు గువ్వల నరసింహ. కమ్మంపాటి సైదులు. కుటుంబం సభ్యులు గుమ్మడవెల్లి సందీప్. అమృతం అనిల్. తుమ్మ విజయ్. తదితరులు పాల్గొన్నారు.

# ఈ-వేస్ట్ కలెక్షన్ కార్యక్రమం.. ప్రజలకు అవగాహన కల్పించిన జిహెచ్ఎంసి అధికారులు






ఈ-వేస్ట్ కలెక్షన్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సర్కిల్ డిపిఓ స్వాతి

**రాజేంద్రనగర్, మార్చి15:(ప్రభాత ఉదయం)**

జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్-19 పరిధిలోని ప్రేమావతిపేట్ , కిస్మత్‌పూర్ వార్డుల్లో ఈ-వేస్ట్ కలెక్షన్ కార్యక్రమం పై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. క్యూర్ -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ-వేస్ట్ కలెక్షన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ డి ఈ రామచంద్ర రాజు, రాజేష్, డిపిఓ స్వాతి, సి ఓ లక్ష్మన్ పాల్గొన్నారు. స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు , ఫీల్డ్ టీమ్ కలిసి ప్రజలకు పాత మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు వంటి ఈ-వేస్ట్‌ను కిస్మత్‌పూర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ-వేస్ట్ కలెక్షన్ సెంటర్‌కు అందజేయాలని అవగాహన కల్పించారు.



## చిన్నారుల ప్రాణ భద్రతపై పోలీసుల అప్రమత్తత

### బావుల వద్ద ప్రమాదాలు నివారించేందుకు అవగాహన కార్యక్రమం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రభాత ఉదయం)**

జిల్లాలో మల్దకల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న బావుల వద్ద ఇటీవల చిన్నారులు ఎక్కువ సంఖ్యలో ఈత కొట్టడానికి వస్తుండటంతో వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని మల్దకల్ పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మల్దకల్ ఎస్ఐ శ్రీహరి సూచనలతో పోలీసు కానిస్టేబుల్స్ బీమరాయుడు, సుధాకర్ లుహామండలంలోని పలు గ్రామాల్లోని బావుల వద్దకు వెళ్లి అక్కడ ఈతకు వచ్చిన చిన్నారులకు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు చిన్నారులకు పలు జాగ్రత్తలు సూచించారు. పిల్లలు ఎప్పుడైనా బావులకు ఈత కొట్టడానికి వెళ్లాలనుకుంటే ముందుగా ఇంట్లో తల్లిదండ్రులకు లేదా పెద్దలకు తప్పనిసరిగా చెప్పి వారి సహాయంతో మాత్రమే వెళ్లాలని సూచించారు. సరదాగా లేదా ఆకతాయి తనంతో స్నేహితులతో కలిసి ఒంటరిగా బావులకు వెళ్లడం చాలా ప్రమాదకరమని, అలాంటి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు.

పిల్లలు బావుల వద్ద ఆడుకోవడం లేదా ఈత కొట్టడం సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, బావుల వద్ద జారిపడే ప్రమాదం కూడా ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈత బాగా రాకపోయినా సరదాగా నీళ్లలోకి దిగడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందువల్ల పిల్లలు ఎప్పుడూ ఒంటరిగా బావులకు వెళ్లకుండా పెద్దల పర్యవేక్షణలోనే ఈత కొట్టాలని సూచించారు.అలాగే పిల్లలు బావులకు వెళ్లే ముందు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తెలుసుకొని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు. పిల్లలు నీళ్లలో ఉన్న సమయంలో పెద్దలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు.ప్రాణం విలువ ఎంతో గొప్పదని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఈ సందర్భంగా చిన్నారులకు పోలీసులు వివరించారు. గ్రామాల్లోని బావుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మల్దకల్ పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.




హుడా కాలనీ లో ఈ వేస్ట్ సేకరణ కోసం ర్యాలీ నిర్వహిస్తున్న అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య

## ఈ వేస్ట్ ఇవ్వండి.. పాయింట్లు గెలుచుకోండి

### ఈ వేస్ట్ మేనేజ్ మెంట్ పై అత్తాపూర్ సర్కిల్ లో పైలట్ ప్రాజెక్టు

**బుద్వేల్, మార్చి 15 (ప్రబాత ఉదయం)**

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (ఈ వేస్ట్) జీహచ్ఎంసీ కౌంటర్ల వద్ద ఇచ్చినట్లయితే పాయింట్లు ఇచ్చి దుకాణాలలో అంత మొత్తానికి షాపింగ్ చేయడానికి ఆన్ లైన్ లో కూపన్లు అందజేయడం జరుగుతుందని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య తెలిపారు. ఈ వేస్ట్ ను జీహెచ్ఎంసీ కి ఇచ్చినందుకు సర్టిఫికేట్ కూడా మేయిల్ ద్వారా పంపించడం జరుగుతుం దన్నారు. గ్రేటర్ పరిధిలో పైలట్ ప్రాజెక్టు గా అత్తాపూర్ సర్కిల్ లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసు న్నామన్నారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ హుడా కాలనీలో ఈ వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలోని రాజపుష్ప, జనప్రియ అపార్ట్మెంట్లతో పాటు హైదర్ గూడ, అత్తాపూర్, సులేమాన్నగర్, శాస్త్రీపురం, మైలార్ దేవుపల్లి, కాటేదాన్ డివిజనల్లలో డివిజన్ కు ఒకటి చొప్పున ఈ వేస్ట్ కలెక్షన్ సెం టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వేస్ట్ ను భూమిపై పడవేస్తే అవి భూమిలో కరుగవు అని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కౌంటర్ ల దగ్గరకు తీసుకువచ్చినట్లయితే వాటిని సేకరించి రీసైక్లింగ్ సెంటర్లకు పంపించి వాటిని రీయూజ్ చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ వేస్ట్ ఇచ్చిన వారి ఫోన్ నెంబర్లకు పాయింట్స్ రూపంలో పంపించడం జరుగుతుందని. అవి కూపన్లుగా ఉపయోగించి సూచించిన దుకాణాలలో షాపింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.




ఈ వేస్ట్ కలెక్షన్ సెంటర్



పారిశుద్ధ్యకార్మికులను సన్మానించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.

## పారిశుద్ధ్యకార్మికులను సన్మానించిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రభాత ఉదయం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని దేవరుప్పుల గ్రామంలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్యకార్మికులను ఆదివారం ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా గ్రామంలోని పారిశుద్ధ్యకార్మికులకు రక్షణగా ఉపయోగపడే శానిటైజర్ కిట్స్, గ్లౌజ్ లు, షూజులు, మాస్కులు, సబ్బులు తదితర అవసరమైన వస్తువులను పంపిణీ చేసి వారి ఆరోగ్య దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలను చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామ పరిశు భ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్యకార్మికుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్యకార్మికుల సేవలు మరువలేవని,ప్రతిరోజూ గ్రామంలో ఉన్న వీధులను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సమాజసేవలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతికి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్రా కోమలత, ఎంపీవో వెంకటేష్, కార్యదర్శి మధుకర్, వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గొడిశాల శ్రీనివాస్, మల్లయ్య, ఉపేంద్ర, సుమలత, కారోబార్ వెంకట్ రెడ్డి, పారిశు ద్ధ్యకార్మికులు ఎల్లయ్య, ఐలయ్య, అశోక్, ప్రతాప్, నర్సింహులు, ఉప్పలయ్య, రమేష్, సోమయ్య, రమణ, లావణ్య, రేణుక, తదితరులు పాల్గొన్నారు.




ట్రాఫిక్ హెచ్చరిక బోర్డ్స్ ను పెడుతున్న పోలీస్ లు

## ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ హెచ్చరిక బోర్డ్స్ పెట్టిన జనగామ పోలీస్‌లు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15(ప్రభాత ఉదయం):**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జనగామ పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేందర్ నాయక్ పర్యవేక్షణలో, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోలీసు బృందం జనగామ పట్టణంలోని ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్న 15 ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించింది. ఆ ప్రాంతాలలో వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు.అందించేందుకు, ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన ట్రాఫిక్ సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ చర్యల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, లేన్ డిసిప్లిన్ పాటించడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు భద్రతకు సహకరించాలని పోలీస్ శాఖ ఈ సందర్భంగా కోరింది.



## ముస్లింల అభివృద్ధి కెసిఆర్ ఆకాంక్ష

### మాజీ మంత్రి హరీష్ రావు

బొల్లారం డివిజన్ లో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి

**పటాన్ చెరు, మార్చి15 (ప్రభాత ఉదయం):**

ముస్లింల పరిపూర్ణ అభివృద్ధి కోసం కెసిఆర్ పాటు పడినట్లు హరీష్ రావు అన్నారు. బొల్లారంలో జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిందని తెలిపారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. అనంతరం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... కెసిఆర్ దూరదృష్టి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసినట్టు తెలిపారు.లినియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని, ప్రజల సంక్షేమమే పార్టీ లక్ష్యమని అన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని, కెసిఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శంభీపూర్ రాజు, మెట్టు కుమార్ యాదవ్, తొంట అంజయ్య, గడిల శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమ నాయకుడు వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, జనార్దన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరభద్రుని బ్రహ్మోత్సవాలు

### ఆదివారం తెల్లవారుజామున విమాన రథోత్సవములో భక్తులకు దర్శనమిచ్చిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి

### వైభవంగా స్వామివారి చక్రస్నానం, త్రిశూల స్నానం

### వీరభద్ర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించిన భక్తులు

**పటాన్ చెరు, మార్చి 15 (ప్రభాత ఉదయం):**





గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లిలో కొలువుదీరి ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి విమాన రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారు విమాన రథంపై పురవీధుల మీదుగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.ఆదివారం ఉదయం వీరభద్ర స్వామివారికి అభిషేకాలు, భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, ఈవో శశిధర్ గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య, ఆలయ ధర్మకర్తలు మరియు భక్తులు కలిసి బ్రహ్మోత్సవాల సందర్భంగా నూతనంగా ఏర్పాటైనటువంటి కోనేటిలో పుష్కరిణిలో స్వామివారి అమ్మవారి ఉత్సవమూర్తులు మరియు త్రిశూల స్నానం కార్యక్రమం మొదటిసారిగా చేయనైనది. స్వామివారి కోనేరులో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య చక్రస్నానం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అశేష భక్తజనం హాజరై భక్తి పరవశంలో పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి






## జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,మార్చి15(ప్రభాత ఉదయం)**

జనాభా లెక్కలు 2027 ప్రక్రియలో భాగంగా మొదటి దశ చేపట్టవలసిన ఇండ్ల గణన కార్యక్రమాన్ని సబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ ప్రారంభించారు ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చార్జ్ అధికారులు (తహసీల్దార్, మున్సిపల్ కమినర్లు), అదనపు చార్జి అధికారులకు లకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలైజేషన్ పద్ధతిలో చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు,సూపర్వైజర్లు గణన ప్రక్రియ ను నిర్వహిస్తారని, తమ మండల పరిధికి చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని అదేవిధంగా మున్సిపల్ పరిధికి చార్గ్ అధికారులుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ , అదనపు ఛార్జ్ అధికారులుగా మేనేజర్లు వ్యవహరిస్తారని తెలిపారు సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, మాస్టర్ ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని తెలిపారు. 15, 16, 17 రోజులలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సిపిఓ సౌమ్య, జెడ్పి సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఆర్డీవోలు తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గం

**హైదరాబాద్, మార్చి 15(ప్రభాత ఉదయం)**

ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ ప్రధాన కార్యాలయంలోజాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం సంబంధించిన నూతన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ విగ్రహం సాక్షిగా హైదరాబాద్ లో పరిపూర్ణమైన మనస్సుతో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను, వివక్షతను సమర్థవంతంగా ఎదుర్కొని, సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం నిరాటంకంగా, నిస్వార్థంగా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. షెడ్యూల్డు కులాల వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో అకుంఠిత దీక్షతో ఎస్సీల అభివృద్ధికి పాటుపడుతామని కార్యవర్గ సభ్యులు ప్రమాణం చేశారు.

**నూతన కార్యవర్గం**

జాతీయ అధ్యక్షులుగా పూర్తి స్థాయిలో కొనసాగిస్తూ రాజు వస్తాద్ను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.శిథిలావస్థలో వున్న అంబేద్కర్ భవన్ పునర్ నిర్మాణం చేయుటకు క్యాబినేట్ మంత్రులను సంప్రదించి ప్రభుత్వం తరపున టెండర్ల ద్వారా నిర్మాణం చేయించాలని తీర్మానించారు. ఈ సంఘం ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాయకంటి నర్సింగ్ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. జాతీయ అధ్యక్షులు రాజు వస్తాద్, జాతీయ సెక్రటరీ జనరల్ బి హరికృష్ణ, నగర అధ్యక్షులు సత్యనారాయణ సమావేశమయ్యారు.ఈ సమావేశంలో హాజరై ప్రసంగించిన నాయకులు పి. జగన్నాథం, ముత్తయ్య, వెంకటేశం, వైద్యనాథ్, పచ్చ శ్రీనివాస్, అనీల్ , నవీన్, శోభరాణి, ఆకుల సుదర్శనం, వందనం , ఆవుల సుధీర్ , రాష్ట్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ పై 'ఏసీబీ' పంజా

**అవినీతి తిమింగలాల గుట్టు రట్టు!**

**ఫ్లోర్ కో రేటు.. అక్రమానికి బాట!**

**మసిబారుతున్న నిబంధనలు.. ఏసీబీ సోదాలలో విస్తరిచిపోయే నిజాలు.**

**వరుస ఫిర్యాదులతో రంగంలోకి ఏసీబీ**

**ప్రజలకు అందుబాటులో ఉండని టౌన్ ప్లానింగ్ అధికారి**

**శేరిలింగంపల్లి , మార్చి 15: (ప్రభాత ఉదయం)**

ఐటీ కారిడార్‌కు గుండెకాయ వంటి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతుంటే, అదే స్థాయిలో అవినీతి అక్రమాలు కూడా పడగవిప్పుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి, కాసుల కక్కుర్తితో నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై గత కొంతకాలంగా వినిపిస్తున్న విమర్శలు నిజమని తేలాయి. అవినీతి నిరోధక శాఖ ( ఏసీబీ ) తాజాగా జరిపిన మెరుపు దాడులతో అధికారుల అసలు రంగు బయటపడింది.

**అనుమతి స్టిల్ టు ప్లస్ టు .. కట్టేది ఎనిమిది అంతస్తులు.**

శేరిలింగంపల్లి పరిధిలోని గచ్చిబౌలి, రాయదుర్గం, నల్లగండ్ల వంటి ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం రెండు అంతస్తులకే అనుమతి ఉన్న చోట, రాత్రికి రాత్రే ఎనిమిది అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి.

సెట్‌బ్యాక్‌ల గాలి కనీస ఖాళీ స్థలం లేకుండానే భవనాలు నిర్మించడమే కాకుండా, వెంటిలేషన్ కూడా లేకుండా ఒకదానికొకటి అతుక్కుపోయి నిర్మాణాలు జరుగుతున్నాయి. గచ్చిబౌలిలోని జె వీ కాలనీలో స్టిల్ ప్లేస్ టు పర్మిషన్ తీసుకుని ఎనిమిది ఫ్లోర్లు భవనం నిర్మించారు. ఎక్కడ నిర్మాణం పై చర్య తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. స్థానికులు కార్పొరేటర్ ఫిర్యాదు చేయడంతో ఆమాత్రంగా కూల్చివేతలు చేశారు. రెండు రోజుల అనంతరం సదరు బిల్డర్ కూల్చివేసిన నిర్మాణాలను పునర్నిర్మించుకున్నారు. సదరు ప్లాట్ యజమాని బిల్డింగ్ మార్ట్ గేజ్ నుంచి కాపాడుకునేందుకు స్థలాన్ని ముక్కలు ముక్కలుగా చేసి అనుమతులు పొందినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నల్లగండ్లలోని హుడా లేఔట్ లో ఎల్ ఐజీ కాలనీలో ఓ వ్యక్తి జి ప్లస్ టు పర్మిషన్ తీసుకుని ఆర్ అంతస్తు నిర్మించారు. దీని వెనక సంస్థలో పనిచేసే వ్యక్తి మధ్యవర్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రతి అదనపు అంతస్తుకు ఒక నిర్దిష్ట ధరను నిర్ణయించి, అధికారులే స్వయంగా అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదనంగా నిర్మించే స్లాబ్ లక్ష నుండి రెండు లక్షల వరకు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే బిల్లింగ్ సీజ్ చేసామని పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టినట్లు ట్రాన్స్కో అధికారులకు మీటర్లు ఇవ్వొదని సిఫారసు చేసినట్లు చెప్తున్నారు. చాలా భవనలకు ఎలాంటి ఫిర్యాదులు ఇవ్వలేదని ఏసీబీ సోదాలలో తెలింది. బాధితుల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఏసీబీ బృందాలు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ కార్యాలయంపై ఆకస్మిక దాడి చేశారు.. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఫైళ్ల పరిశీలన సమయంలో తమ వద్ద డేటా లేదని చెప్పిన టౌన్ ప్లానింగ్ అధికారులు 2025 నుండి మాత్రమే డేటా ఉ న్నట్లు వివరించారు. 14 నెలల కాలంలో 285 బిల్డింగ్ నిర్మాణం అనుమతులకు దరఖాస్తులు రాగా 134 అనుమతులు ఇచ్చినటట్లు విచారణ తేలింది. అక్రమ నిర్మాణలపై 63 పిర్యాదులు రాగా కొన్నింటికి నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు ఏసీబీ అధికారులు పరిశీలలో తేలింది. నిబంధనల ప్రకారం ఉన్న దరఖాస్తులను వారాల తరబడి పెండింగ్‌లో పెట్టి, మామూళ్లు అందిన ఫైళ్లను మాత్రం గంటల్లోనే క్లియర్ చేసినట్లు ఏసీబీ గుర్తించింది.







**ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం**

కార్యాలయంలో అధికారుల కంటే ప్రైవేట్ వ్యక్తులు (బ్రోకర్ల) ఎక్కువగా చక్రం తిప్పుతున్నట్లు సమాచారం. ఈ బ్రోకర్లే అధికారుల తరపున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు, నిబంధనలకు విరుదంగా అమ్ముకుంటున్నారు. లక్షలిస్తే చాలు. ఆకాశమే హద్దుగా అక్రమాలకు ఊతమిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తి చేస్తున్నారు.శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వెనుక ఒక పకడ్బందీ వ్యవస్థ పనిచేస్తోంది. ఒకవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు, మరోవైపు కొంతమంది మీడియేటర్లు సిండికేట్‌గా ఏర్పడి నిబంధనలను కాలరాస్తున్నారు. అనుమతి లేని నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా, అధికారులు మొక్కుబడి నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

**మసిబారుతున్న నిబంధనలు..**
**అవినీతి అధికారులపై చర్యకు ఏసీబీ సిద్ధం**

ఏసీబీ తనిఖీల్లో దొరికిన కీలక ఫైళ్లను విశ్లేషించిన తర్వాత, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసేయు వచనంలో ఏసీబీ అధికారులు ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే పలుమార్లు అధికారులను దఫ దఫాలుగా పలు పైళ్లను గురించి విచారిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఐటీ కారిడార్‌లో అక్రమ నిర్మాణాలను అరికట్టడానికి ఆన్-లైన్ అనుమతుల ప్రక్రియను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉంది. అవినీతి రహిత పాలన అని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ వంటి విభాగాల్లో జరుగుతున్న ఈ 'అంతస్తుల దందా' సామాన్యుడిని విస్మయానికి గురి చేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని, వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే శేరిలింగంపల్లి కాస్తా అక్రమ నిర్మాణాల అడ్డాగా మారే ప్రమాదం ఉంది.



# మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకుల చేరిక

**పటాన్‌చెరు, మార్చి 15 (ప్రభాత ఉదయం):**

పటాన్ చెరు నియోజకవర్గంలోని క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి హరీష్ రావు వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజలకు మరియు కార్యకర్తలకు అండగా నిలుస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని, పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం మరియు అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి సమన్వయం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఎప్పటికీ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ చేసిన సేవలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, పార్టీలో చేరిన నాయకులు మరియు కార్యకర్తలు ప్రజల సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విశ్వాసంతోనే ప్రజలు మరియు ఇతర పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవితమే లక్ష్యంగా వైద్య శిబిరానికి శ్రీకారం

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 15 (ప్రభాత ఉదయం):**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం..పట్టణ కేంద్రంలో గల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు, కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఆరోగ్య శాఖ వారి సమన్వయంతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరికీ వైద్య పరీక్షలు చేసి, తీవ్ర స్థాయిలో చికిత్స అవసరం ఉన్న వారిని జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. అలాగే అవసరం అయిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, మందులు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. తదనంతరం జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో పంచాయతి సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, శిబిరాన్ని నిర్వహిస్తున్న తీరు, అందిస్తున్న వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌లి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ పరిధిలో గల వార్డు సభ్యులకు, మల్టీ పర్పస్ వర్కర్లకు అన్ని రకాల పరీక్షలను నిర్వహించి, వచ్చే వైద్య నివేదికలకు అనుగుణంగా చికిత్సను అందించాలని సూచించారు. అలాగే పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది అందరూ ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకొని, తగిన పరీక్షలు, చికిత్సలను ఉచితంగా పొందాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వారి విధి నిర్వహణలో భాగంగా తరచుగా పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం వీరి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఈ ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డి. మహేశ్వర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డా. అశోక్ కుమార్, 10వ వార్డు కౌన్సిలర్ నీరటి రజిని, డిప్యూటి డీఎంహెచ్ఓ, ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్, జవాన్లు, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సబ్ సెంటర్ ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608